TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 185 | SANDESHAM TIMES | సోమవారం 01 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



# లడ్డూ కల్తీ నెయ్యి కేసు

- లంచాలు తీసుకుని సహకరించిన టీటీడీ జీఎం సుబ్రహ్మణ్యం
- సిట్ విచారణలో వెలుగులోకి వచ్చిన కీలక ఆధారాలు
- కల్తీ అని తేలినా నివేదికను దాచిపెట్టిన అధికారి
- అర్హత లేని డెయిరీలకు కాంట్రాక్టులు కట్టబెట్టిన వైనం......

## సుబ్రహ్మణ్యం రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించే నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ వ్యవహారంలో టీటీడీ కొనుగోళ్ల విభాగం జనరల్ మేనేజర్‌గా పనిచేసిన ఆర్ఎస్ఎస్వీఆర్ సుబ్రహ్మణ్యం కీలక పాత్ర పోషించినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. అర్హత లేని డెయిరీ సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు ఆయన లక్షల్లో లంచాలు తీసుకున్నారని సిట్ తన రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఈ కేసులో అరెస్టయిన సుబ్రహ్మణ్యం ప్రస్తుతం టీటీడీలో ఈఈగా పనిచేస్తున్నారు. సిట్ విచారణ ప్రకారం, సుబ్రహ్మణ్యం 2021 జులై నుంచి 2023 నవంబర్ మధ్య కాలంలో పలుమార్లు లంచాలు స్వీకరించారు. భోలేబాబా, వైష్ణవి, మాల్గంగా వంటి డెయిరీ సంస్థల ప్రతినిధుల నుంచి రూ.3.50 లక్షల నగదు, రూ.50 వేల విలువైన శాంసంగ్ ఫోన్, రూ.16,700 విలువైన వెండి ప్లేటు, వెండి నాణేలు తీసుకున్నట్లు తేలింది. ఈ డెయిరీల ప్లాంట్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయకుండానే, వాటికి అన్ని అర్హతలు ఉన్నాయని సుబ్రహ్మణ్యం సభ్యుడిగా ఉన్న సాంకేతిక కమిటీ నివేదిక ఇచ్చింది. దీంతో ఆ సంస్థలకు సులభంగా కాంట్రాక్టులు దక్కాయి. ఈ కుంభకోణంలో అత్యంత కీలకమైన అంశం ఏమిటంటే, సరఫరా అవుతున్న నెయ్యిలో కల్తీ జరిగిందని ప్రయోగశాల నివేదిక వచ్చినా సుబ్రహ్మణ్యం దానిని తొక్కిపెట్టారు.



మైసూరులోని సీఎఫ్టీఆర్ఐ ల్యాబ్‌లో పరీక్షించగా నెయ్యిలో వెజిటేబుల్ ఆయిల్స్ కలిపినట్లు స్పష్టమైంది. ఈ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లకుండా, కల్తీ నెయ్యి సరఫరాను యథావిధిగా కొనసాగించారు. గతంలో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ ఇచ్చిన ఫిర్యాదుతో భోలేబాబా డెయిరీకి అర్హత లేదని సుబ్రహ్మణ్యం కమిటీనే నివేదిక ఇచ్చింది. అయితే, ఆశ్చర్యకరంగా ఆ తర్వాత అదే సంస్థకు నెయ్యి సరఫరా కోసం సుబ్రహ్మణ్యం ఆర్డర్లు జారీ చేయడం ఆయన ప్రమేయాన్ని స్పష్టం చేస్తోందని సిట్ అభిప్రాయపడింది. ఈ మొత్తం వ్యవహారంలో డెయిరీలకు కోట్ల రూపాయల లాభం చేకూరగా, భక్తుల విశ్వాసం దెబ్బతిన్నదని దర్యాప్తులో వెల్లడైంది.

# జనసేన ఎంపీలకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

- జనసేన ఎంపీలు బాలశౌరి, ఉదయ శ్రీనివాస్‌తో పవన్ కల్యాణ్ భేటీ
- రాష్ట్ర అంశాలపై పార్లమెంట్‌లో గట్టిగా గళం విప్పాలన్న పవన్
- పోలవరం, అమరావతి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సూచన
- కేంద్ర మంత్రులతో భేటీ అయి రాష్ట్ర సమస్యలు వివరించాలని ఆదేశం



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. అమరావతిలో లోక్‌సభ సభ్యులు బాలశౌరి, తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమై, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై పార్లమెంట్‌లో గట్టిగా గళం విప్పాలని సూచించారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన చర్చల్లో చురుగ్గా పాల్గొనేందుకు ముందస్తుగా సిద్ధం కావాలని ఎంపీలకు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేసేందుకు సంబంధిత కేంద్ర మంత్రులతో సమావేశమై, వివరణాత్మక నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం అందిస్తున్న సహకారం చాలా కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధులపై రాష్ట్ర అధికారులతో సమీక్షించి, ఆ వివరాలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

# విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం

- కేజీహెచ్ గుండె జబ్బుల విభాగంలో అగ్ని ప్రమాదం
- ఏసీలో షార్ట్ సర్క్యూట్‌తో దట్టంగా అలుముకున్న పొగలు
- వార్డులోని 45 మంది రోగులను సురక్షితంగా తరలించిన సిబ్బంది

**జాతీయం, సందేశం టైమ్స్ :**
విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో పెను ప్రమాదం తృటిలో తప్పింది. గుండె జబ్బుల చికిత్సా విభాగంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో రోగులంతా సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే, గుండె జబ్బుల విభాగానికి చెందిన ఆఫీస్ రూమ్‌లోని ఏసీ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వార్డు మొత్తం దట్టమైన పొగలు అలుముకోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పొగ కారణంగా కొందరు ఊపిరాడక ఇబ్బంది

మిగతాది 2 లో...




# ముగిసిన మొదటి విడత నామినేషన్లు

- ఈరోజు సాయంత్రంతో ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు
- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ
- వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు




# ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు

- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

మిగతాది 2 లో...

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎస్. రమేశ్ గౌడ్




**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 30నవంబర్** సూర్యాపేటలో 28, 29, 30 తేదీలలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల్లో ఎస్. రమేశ్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా రమేశ్ గౌడ్ మాట్లాడుతూ "కల్లుగీత కార్మిక సంఘంలో గత 25 సంవత్సరాలుగా సేవలందిస్తున్న నాకు రెండోసారి రాష్ట్ర కార్యదర్శి పదవి కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కల్లుగీతోటి రక్షణ, గీత కార్మికుల ఉపాధి, గౌడ కులస్తుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను" అని అన్నారు అలాగే సంగారెడ్డి జిల్లా నుండి ఎన్. ఆశన్న గౌడ్, జి. జంగన్న గౌడ్, ఎ. అంజా గౌడ్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. "రాష్ట్ర కమిటీలో మాకు మరోసారి స్థానం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. సంఘం అభివృద్ధి, గీత కార్మికుల భవిష్యత్తు కోసం మరింత శ్రద్ధతో పనిచేస్తాం" అని రమేశ్ గౌడ్ వెల్లడించారు.

## లారీ కాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ కు పోర్టబుల్ ఆక్సిజన్ సహాయం తో కాబిన్ లో ఆక్సిజన్ అందించిన 108 అంబులెన్స్ సిబ్బంది.



**సందేశం టైమ్స్ :** అద్దంకి బైపాస్ లెప్రసి కాలనీ దగ్గర కనకదుర్గ రైస్ మిల్లు వద్ద ఘోర యాక్సిడెంట్... అద్దంకి వైపు వెళుతున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చిన డీసీఎం ఢీకొంది... ఢీకొన్న ప్రభావంతో డీసీఎం డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు... సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని డ్రైవర్ కాబిన్ లో ఇరుక్కోవడాన్ని గమనించిన మెడికల్ టెక్నిషియన్ కిరణ్ , పైలట్ అజాజ్ లు. వెంటనే 108 అంబులెన్స్ లో ఉండే పోర్టబుల్ ఆక్సిజన్ సిలిండర్ సహాయం తో కాబిన్ లోనే ఆక్సిజన్ అందిస్తూ శ్వాసనిచ్చి సాయం చేశారు... స్థానికులు టాక్టర్ సహాయంతో తాడు కట్టి క్యాబిన్లో ఇరుకున్న డ్రైవర్ని బయటకు తీశారు... క్షతగాత్రుడిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి 108 సిబ్బంది తరలించారు... ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు...

## ఎన్నికల ప్రచారానికి అనుమతులు తప్పనిసరి అల్లాదుర్గం ఎస్ఐ శంకర్ సూచనలు



**సందేశం టైమ్స్:నారాయణ ఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి నవంబర్ 30 మెదక్ జిల్లా** అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామంలో ప్రజలకు, అలాగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు అభ్యర్థులకు ఎస్సై శంకర్ కీలక సూచనలు జారీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే పబ్లిక్ మీటింగులు, ర్యాలీలు, మైక్‌సెట్స్ వినియోగం వంటి కార్యకలాపాలకు ముందుగా తప్పనిసరిగా మండల తహసిల్దార్‌కు దరఖాస్తు ద్వారా అనుమతి తీసుకోవాలని ఆయన తెలియజేశారు. అనుమతులు పూర్తిగా తహసిల్దార్ ద్వారానే జారీ అవుతాయని, ఎన్నికల నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్సై శంకర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మరియు రాజకీయ కార్యకర్తలు ఎలాంటి చట్టపరమైన సమస్యలు రాకుండా ముందస్తుగానే అనుమతి దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.

## జోగిపేటలో ఉచిత వైద్య శిబిరం




**సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 30నవంబర్ సంగారెడ్డి జిల్లా** జోగిపేట పట్టణంలోని పాత బీజేపీ ఆఫీస్ పక్కన ఉన్న సానియా డయాగ్నస్టిక్ సెంటర్ (ఎస్‌బిఐ ఏటీఎం సమీపంలో)లో ఆదివారం ఉచిత ఎముకల వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణుడు, సీనియర్ సర్జన్ డాక్టర్ ఎం.డి. జాన్ బాషా (ఎమ్.ఎస్ ఆర్తో) ఆధ్వర్యంలో ఈ మెగా వైద్య శిబిరం జరిగింది. మోకాళ్ల నొప్పులు, సంధివాతం సమస్యలు, అలాగే చిన్నపాటి ఎముకల సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్న రోగులు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరయ్యారు. డాక్టర్ జాన్ బాషాతో కౌన్సెలింగ్ అనంతరం వైద్య బృందం రోగులకు బీపీ చెకప్, పర్యవేక్షణ, అవసరమైన ట్రీట్మెంట్ అందించింది. తదనంతరం హాజరైన ప్రతి రోగికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాన్ బాషా మాట్లాడుతూ "ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు, బీపీ, షుగర్ వంటి ముఖ్యమైన పరీక్షలు చేయించుకోవాలి. చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదిస్తే పెద్ద సమస్యల నుండి బయటపడవచ్చు" అని సూచించారు

# బసవేశ్వర సంగమేశ్వర ఎత్తిపోతల పనులు వెంటనే ప్రారంభించాలి



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,నవంబర్30 సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభించిన బసవేశ్వర సంగమేశ్వర ఎత్తిపోతల పనులను వెంటనే ప్రారంభించాలని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనంతసాగర్ మరియు సిర్గాపూర్ గ్రామాలలో నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. రైతులు తస్మాత్ జాగ్రత్త అని గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుచిత్తు ఓడించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సోయాబీన్ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వెంటనే పంటను కొనుగోలు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు తొట్టెలకు అందుతున్నట్టు తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో పదకొండు సార్లు రైతుబంధు ఇచ్చినట్టు తెలిపారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్లు మూలకు పడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు మురికి కంపుగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వం చెత్త ప్రభుత్వమని ఏద్దేవ చేశారు. మహిళలకు సారే ఇస్తానని చెప్పడం హాస్యస్పదమన్నారు. సన్న వడ్లకు యాసంగి బోనస్ ఇవ్వాలని తెలిపారు. ఓట్లకు ఓట్లకు మధ్య సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ అంటేనే ధరలు పెంచుడు కమిషన్లు దంచుడు అని నారాయణఖేడ్ నియోజకవర్గంలో మంచినీటి సమస్య ఉందని తాండలకు గత ప్రభుత్వంలో ఇచ్చిన నిధులు మరియు సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిచిపోయాయి తెలిపారు. బిటి రెన్యువల్ చేయలేదన్నారు. తాము ప్రారంభించిన ఎనిమిది చెరువుల పనులను నిలిపివేశారని బసవేశ్వర,సంగమేశ్వర ఎత్తిపోతల పథకాలను ప్రారంభించాలని లేని పక్షాన పాదయాత్ర చేస్తామన్నారు. రేవంత్ మాయ మాటలు చెప్పి ఒకటికి రెండు విత్తనాల, మద్యం ధరలను పెంచారన్నారు. కెసిఆర్ పాలనలో గ్రామాలు మెరిశాయని ఇప్పుడు మురికి కూపాలుగా మారాయన్నారు. ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి, మండల అధ్యక్షులు పరమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ నాయకులు నజీబ్, తెనుగు వెంకటేశం,చింటూ నరేష్, మల్గొండ తదితరులు ఉన్నారు.



# జనవరి 18 న ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు తరలి రండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పిలుపు...



**(సందేశం టైమ్స్ - ఇచ్ఛాపురం )** సిపిఐ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జనవరి 18వ తేదీన ఖమ్మం పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా లో పార్టీ శ్రేణులకు తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ. పిలుపునిచ్చారు ఈరోజు ఇచ్ఛాపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్టీ శతాబ్దిక పోరాట గాథలు, కార్మిక-రైతు ఉద్యమాల్లో చేసిన త్యాగాలను స్మరించుకునే విధంగా భారీ ఎత్తున ప్రజలను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, రైతులు, విద్యారంగానికి చేసిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పినా రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. బడ్జెట్‌లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం దుర్మార్గం అని అన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి నిర్మించిన ఇళ్లను తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు తీసుకోవడం వల్ల, పూర్తయిన ఇళ్లు కూడా లబ్ధిదారులకు అందలేని పరిస్థితి ఏర్పడిందని చాపర వెంకటరమణ ఆరోపించారు. కనీసం ఇప్పటికే కట్టిన టిడ్కో ఇళ్లు అయినా వెంటనే స్వాధీనం చేసి పేదల చేతికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు... రోజుకు 14 గంటల పని వంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం కొత్త బానిసత్వపు వైఖరి అని ఆయన మండిపడ్డారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కార్మిక చట్టాల ఉల్లంఘనకుగానీ, కార్మికులకు ఎక్కువ గంటలు పనిచేయించే వ్యవస్థకుగానీ సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. సిపిఐ శతాబ్ది మహాసభ ఖమ్మం నుంచి రాష్ట్ర రాజకీయాలకు, ప్రజాసమస్యల పరిష్కారానికి కొత్త దిశానిర్దేశం ఇవ్వనున్నదని చాపర వెంకటరమణ అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి, పి. ఆరేలమ్మ, బొత్స సంతోష్, జిల్లా సమితి సభ్యులు %ఎష్ట్ర%. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యూ-19 జాతీయ స్థాయి క్రికెట్ మ్యాచ్‌కి ఎస్.వి జూనియర్ కళాశాల విద్యార్థుల ఎంపిక



**సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 30** స్థానిక %బాం% జూనియర్ కళాశాల విద్యార్థులు %జజుజ% ద్వితీయ సంవత్సరం చదువుతున్న నేవీన్ మానిత్ యూ-19 జాతీయ స్థాయి క్రికెట్ మ్యాచ్‌లకు ఎంపికయ్యారని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు మరియు వారు విద్యతో పాటు క్రీడలలో చూపిన అంకితభావాన్ని ప్రశంసించారు.రాబోయే మ్యాచుల్లో విజయకేతన్ ఎగరవేయాలని ఆకాంక్షించారు ,ఈ ఎంపిక ప్రక్రియను ప్రఖ్యాత %మీా% ధోని క్రికెట్ అకాడమీ నిర్వహించింది. అకాడమీ యొక్క హెడ్ కోచ్, శ్రీనాథ్ గత ఐదు సంవత్సరాలుగా అకాడమీని నడుపుతున్నారు. ఈ ఎంపిక సందర్భంగా ఆయనతో పాటు వృత్తిపరమైన కోచ్‌లు మరియు అధికారులు కూడా పాల్గొన్నారు. ఎంపిక సమయంలో, కోచ్‌లు మరియు %ఎజూా% (హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు, రావు బహదూర్ గారు, విద్యార్థుల ప్రదర్శనను ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. జిల్లా తరపున జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడానికి ఈ ఇద్దరు ప్రతిభావంతులైన జూనియర్ విద్యార్థులు ఎంపిక కావడం కళాశాల మొత్తానికి గౌరవప్రదమైన మరియు గర్వకారణమైన అంశమని యాజమాన్యం పేర్కొంది. ఎంపికైన విద్యార్థులు జాతీయ స్థాయిలో కళాశాలకు కీర్తిని తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం - ఏర్పాట్ల పరిశీలన




**సూర్యాపేట, నవంబర్ 30 (వార్తా విభాగం):** జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని (%జశీఎవ శీట జశీఅఎబష్%) ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన సూర్యాపేట, మునగాల, నడిగూడెం మండలాల్లో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లు, నామినేషన్ల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నామినేషన్ల పరిశీలన (%బాఎతీఔఅఎం%) ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం మునగాల, నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రెండో విడత సర్పంచులు, వార్డు మెంబర్ల ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆయన సందర్శించారు.

**రెండో విడత వివరాలు:** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పెన్ పహాడ్, చివ్వేంల, మోతే, మునగాల, నడిగూడెం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి మండలాల్లో రెండో విడత ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. మొత్తం పంచాయతీలు: 181 వార్డు సభ్యులు: 1628 నామినేషన్ కేంద్రాలు: 49 గడువు: నేటి నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుంది. అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎన్నికల నిర్వహణలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపిడిఓలు బాలకృష్ణ, రమేష్, దీన్ దయాల్, మాల్సుర్ నాయక్, రిటర్నింగ్ ఆఫీసర్లు (%=ాం%) మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

■ యువత నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపుపై దృష్టి పెట్టాలి.
■ జాబ్ మేళాలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



(సందేశం టైమ్స్- కొత్తపేట) కొత్తపేట – రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. శనివారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది లక్షలాదిమంది యువత తమ చదువులు పూర్తి చేసుకుని బయటకు వస్తున్నారని, వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. అందుకే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం వికసిత భారత్ 2047 అనే కార్యక్రమంతో ముందుకు వెళుతుందన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి యువత వ్యక్తిగతంగా తమ కాళ్ళపై తాము నిలబడేలా ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పించే జాబ్ మేళాలు, వనరులు, అవకాశాలపై దృష్టి పెట్టి యువతీ యువకులకు భవిష్యత్తు అందించడానికి సోపానాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగమే ఈ జాబ్ మేళాలని, గత ఏడాది సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా సైతం జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం చదువుకున్న యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి జాబ్ మేళాలతో పాటు రాష్ట్రానికి వివిధ పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఏ రాష్ట్రానికి ఇవ్వనటువంటి సహకారం కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి అందిస్తుందని తెలిపారు. నిన్నటి రోజున అమరావతిలో ఒకే చోట అన్ని కేంద్ర బ్యాంకులు, బీమా సంస్థల కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన జరగడమే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలస్థాపన, ఉపాధి కల్పన, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని చదువుకున్న యువతీ, యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. యువత నైపుణ్యాలను, కమ్యూనికేషన్ ను పెంపొందించుకోవాలని, అలా చేస్తే ఎక్కడకు వెళ్లినా రాణించగలుగుతారని దిశా నిర్దేశం చేశారు. అనంతరం జాబ్ మేళాలో ఎంపికైన యువతీ, యువకులకు అపాయింట్మెంట్ ఆర్డర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందం, ధరణాల రామకృష్ణ, జక్కంపూడి బాలాజీ, కముజు గంగాధర్, నల్ల రమణ, కొప్పిశెట్టి ప్రసాద్, కముజు శ్రీన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.













# డిసెంబర్ 5 న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కు ఘనంగా ఏర్పాట్లు



(సందేశం టైమ్స్ - రాజమహేంద్రవరం) తూర్పు గోదావరి జిల్లాలో డిసెంబర్ 5న విద్యాశాఖ ఆధ్వర్యంలో 956 పాఠశాలల్లో (ప్రైమరీ-711, UP Schools-59, హై స్కూల్%-%186) "మెగా పేరెంట్%-%టీచర్ మీటింగ్" నిర్వహిస్తున్నట్లు , అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తో కలిసి విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం కార్యక్రమంలో జిల్లా మొత్తం 93,399 మంది విద్యార్థులు, 2,00,000 మందికి పైగా తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ (%ావీజ%) సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. , "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులను ఒక వేదికపైకి తీసుకువచ్చి, పాఠశాల%-% సమాజ అనుసంధానాన్ని మరింత బలపరిచేలా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో విశాఖపట్నంలో మెగా పేరెంట్%-%టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే సమయంలో తూర్పు గోదావరి జిల్లాలో కూడా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల వ్యక్తిగత వికాసం, తల్లిదండ్రుల భాగస్వామ్యం పెంపు లక్ష్యంగా ఉందని మంత్రి చెప్పారు. తూర్పుగోదావరిలో డిసెంబర్ 5న జరగబోయే మెగా పేరెంట్%-%టీచర్ మీటింగ్ ను ప్రతి పాఠశాలకు చెందిన తల్లిదండ్రులు, విద్యార్థులు విజయవంతం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు ఇచ్చారు. కార్పొరేట్ స్కూల్‌లకు పరిమితమైన పేరెంట్%-%టీచర్ సమావేశాన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ అందుబాటులో ఉంచడం, విద్యార్థుల వ్యక్తిగత వికాసం, పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపు వంటి లక్ష్యాలను సాధించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. ప్రస్తుతం జిల్లాలో దాదాపు 93,300 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నట్లు మంత్రి తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాలు, బోధన నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి తెలియ జేయడానికి ఈ కార్యక్రమం ఉత్తమ వేదికగా ఉపయోగ పడుతుందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మెగా పేరెంట్%-%టీచర్ మీటింగ్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రుల భాగస్వామ్యం మరింత విస్తరించడం సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, ప్రాజెక్టుల ప్రదర్శనలు, ప్రత్యేక ఆహార కార్యక్రమాలు విద్యార్థుల అభ్యసనాన్ని బలపరిస్తాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ, తరగతి ఉపాధ్యాయులతో వ్యక్తిగత అంచనా చర్చలు, విద్యార్థుల క్రీడా కిట్లు, జాదూ పితారా కిట్లు, సైన్స్ ప్రాజెక్టులు, ఇన్‌స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, %ావీజ% సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు ప్రతిభావంతమైన పాల్గొనవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# తాడు మన్నూర్ సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల వీరారెడ్డి నామినేషన్ దాఖలు





సందేశం టైమ్స్:అందోల్ నియోజకవర్గంప్రతినిధి 30నవంబర్ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదలైన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. అందోల్ మండలంలోని తాడు మన్నూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల వీరారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పోస్టుతో పాటు గ్రామంలోని వార్డు సభ్య స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత పట్లోళ్ల ఆనంద్ రెడ్డి, పట్లోళ్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెలిగిర్పేట్ సంగారెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షుడు బోయిని నర్సింలు, మాజీ సర్పంచ్ షేక్ షకీల్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మగొల్ల మొగులయ్య, ఉపాధ్యక్షుడు కంటి కిష్టయ్య, ఆత్మ కమిటీ సభ్యుడు ఎం. సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు శివకుమార్, మల్లేశం సహా పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన..

## డిసెంబర్ 3న ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ..



సందేశం టైమ్స్ హుస్నాబాద్ పట్టణంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని, మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక నాయకులు, అధికారులతో కలిసి అక్కన్నపేట రోడ్డు వద్ద ప్రతిపాదిత బహిరంగ సభ స్థలాన్ని సందర్శించారు. సభా ఏర్పాట్లపై వివిధ సూచనలు చేస్తూ సభ స్థలంలో భద్రతా ఏర్పాట్లు ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పన పార్కింగ్ సౌకర్యాలు రాకపోకలకు సురక్షిత మార్గాలు మొదలైన అంశాలను అధికారులకు వివరంగా సూచించారు. సభ ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాల పూర్తి సందర్భంగా ం ముఖ్యమంత్రి పర్యటన" పొన్నం ప్రభాకర్ మంత్రి మాట్లాడుతూ "ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గానికి డిసెంబర్ 03న రానున్నారు. ఈ సభ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరుగుతుంది. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, సమస్యల పరిష్కారం దిశగా ఈ పర్యటన ఎంతో ప్రాధాన్యతను సంతరించుకోనున్నది." అని తెలిపారు. అభివృద్ధి దిశగా హుస్నాబాద్ హుస్నాబాద్ నియోజకవర్గం విద్యా, వైద్య, పారిశ్రామిక, ఉపాధి అవకాశాలు, ఇరిగేషన్ తదితర రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు కేబినెట్ మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ప్రజలకు పిలుపు "హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ పేరు పేరునా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ బహిరంగ సభకు విచ్చేసి విజయవంతం చేయాలి. ఇది మన ప్రాంత అభివృద్ధికి కీలక ఘట్టం అవుతుంది. అనే మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# నలభై ఎనిమిది గంటల్లో పదకొండు కాన్పులు



సందేశం టైమ్స్ అశ్వరావుపేట, నవంబర్ 28: అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రి లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రుక్మిణి, ప్రసూతి వైద్యరాలు డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో నలభై ఎనిమిది గంటల్లో పదకొండు మందికి పురుడు పోశారు. అందులో ఎనిమిది సాధారణ కాన్పులు కాగా, మూడు ఆపరేషన్ చేసి పురుడు పోశారు.రోగులు ప్రభుత్వ ఆసుపత్రి ల మీద నమ్మకానికి ఈ సంఘటన నిదర్శనం గా చెప్పొచ్చు. ఖర్చు తో కూడుకున్న వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితం గా చేస్తున్నారు. బిడ్డ ఎదుగుదల చూపే టిఫా స్కాన్ వంటి అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉండడం,ఇతర సదుపాయాలు కల్పించడం తో రోగుల తాకిడి పెరిగింది.ఇటీవల అశ్వారావుపేట లో స్థానిక ఎం ఎల్ ఏ ఆదినారాయణ ,జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఒక పిల్లల వైద్యుడు, అదనంగా ఒక ప్రసూతి వైద్యురాలు,మత్తు వైద్యుడిని డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు నియమించారు. నాటినుండి ప్రసూతి వైద్యులు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండడం తో ప్రసూతి సేవలు మెరుగుపడి నెలకి పది నుండి యాభై పైగా ప్రసవాల సంఖ్య పెరిగింది. ఆసుపత్రి సేవల పట్ల అశ్వరావుపేట పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు ఈ కార్యక్రమం లో గైనిక్ డాక్టర్ మౌనిక, పిల్లల డాక్టర్ ప్రకాష్, మత్తు డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఆసుపత్రి హెడ్ నర్సింగ్ ఆఫీసర్ మంగ తయమ్మ, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, నర్సింగ్ ఆఫీసర్ లు వీరాకుమారి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006